


తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| గురువారం 28 నవంబర్ - 2024 || పేజీలు : 4

# స్ఫూర్తి

## నమ్మకం

భుజము మీద
వేలాడే శవాన్నీ మోస్తున్నట్లు
అపనమ్మకాలను
ఎన్నీ రోజులు మోస్తావు

అపనమ్మకం
నీ కంట్లోనే పొడుస్తుంది
అది గెలుపు కీ బద్ద శత్రువు
అజాగ్రత్త కీ
మారీచ రూపం
అపనమ్మకమనే విస్ఫోటనం
గుండె ను చీల్చకముందే
ఒంటికీ పట్టించుకునే
తైలములా
విశ్వాసాన్నీ నింపుకో

పక్షికీ
దాని రెక్కల మీదున్న
నమ్మకమే
దాని భవిష్యతవుతుంది

కోరికలకు
అవిశ్వాసాన్నీ జోడిస్తే
ఎలా విజయాన్నీ సాధిస్తావు
సరికొత్తవి నిర్మాణానికీ
విశ్వాసమే పునాది

బలవంతముగా
బిగిసుకున్న
అపనమ్మకాన్నీ
బలముగా
విదుల్చుకున్నప్పుడే
చీకటిని చీల్చే
మార్తండడవు కాగలవు

డా.ఐ.చిదానందం
చరవాణి - 8801444335

# ఆరోగ్యం, విద్య విషయంలో అన్ని పరిశ్రమలు సి ఎస్ ఆర్ కింద సహకరించాలి

## - రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్.



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** రంగారెడ్డి జిల్లాలో ఆరోగ్యం, విద్యకోసం సి ఎస్ ఆర్ కింద సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ప్రధాన పరిశ్రమల ప్రతినిధులకు సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సి ఎస్ ఆర్ కింద సహకారం పై ప్రధాన పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్యం మరియు విద్య కోసం అన్ని పరిశ్రమలు సిఎస్ఆర్ సహకరించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయలు, ఫర్నిచర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆసుపత్రులలో అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. ఇప్పటికే వివిధ రంగాల్లో సిఎస్ఆర్ కింద సహకారం అందిస్తున్న పారిశ్రామికవేత్తలందరినీ అదనపు కలెక్టర్ అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ప్రధాన పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువు ఒక ఆయుధం దాన్ని ఎవరు దొంగిలించలేరు - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





## - డబ్బుతో గౌరవం రాదు, విద్యతోనే వస్తుంది.
## - బడి గుడి తో సమానం.



**చండూర్ (సంస్థాన్ నారాయణపురం) నవంబర్ 27 (శాసనసభ న్యూస్) :** మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో రూ.18.61 కోట్ల వ్యయంతో భవనాలు, రూ.1 కోటి వ్యయంతో ఫర్నిచర్ తో కూడిన నూతన పాఠశాల భవన సముదాయాలను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాఠశాల భవన సముదాయం ను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన గురుకుల పాఠశాల యాజమాన్యం. గురుకుల పాఠశాల స్థలదాత మద్ది నారాయణరెడ్డి విగ్రహంతో పాటు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లభాయ్ పటేల్, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాల లు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బడి గుడి తో సమానం. పాఠశాలల్లో ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు పాటించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.దేశంలో నే సర్వేలు గురుకుల పాఠశాలకు ఉన్నతమైన చరిత్ర ఉంది. మద్ది నారాయణరెడ్డి తన గొప్ప మనసుతో 44 ఎకరాల స్థలం ఇచ్చి గొప్ప మనసు చాటు కున్నాడు. ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు దివంగత ప్రధానమంత్రి చేతుల మీదుగా ఈ మునుగోడు నియోజకవర్గంలో ఈ స్కూల్ ప్రారంభం కావడం మన అదృష్టంగా భావించాలి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బహుశా భారతదేశం లోనే మొట్టమొదటి గురుకుల పాఠశాల సర్వేలు గురుకుల పాఠశాలలో ఎంతో మంది పేద విద్యార్థులు, కులాల మతాలకు అతీతంగా ఉండాలంటే విద్యా అనేది అవసరం.డబ్బు తో గౌరవం రాదు, విద్యతోనే వస్తుంది. చదువుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించొచ్చు రాజకీయ నాయకులు, కలెక్టర్లు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు కావచ్చు.చదువు ఒక ఆయుధం దాన్ని ఎవరు దొంగలించలేరు. చదువు అనే ఆయుధం తో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశ అభివృద్ధిలో, సమాజంలో అన్ని రంగాల్లో ఈరోజు చదువుకున్న వ్యక్తులు రాణించగలుగుతారు.డబ్బులు చాలా మంది సంపాదిస్తారు కానీ చదువుకున్న వ్యక్తికి ఉన్న గౌరవం ఉండదు.కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో విద్య కోసం కృషి చేస్తుంది.

ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపనలో భాగంగా మునుగోడు వద్ద 300 కోట్ల రూపాయల తో శంకుస్థాపన చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల కోసం విద్యార్థుల కోసం కార్పొరేట్ స్కూల్ లను తల దన్నెలా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేస్తాం. సర్వేల్ పాఠశాల ఆవరణలో త్వరలోనే ఇంకో డార్మెటరీ హాల్ ను నిర్మిస్తా. పిల్లలందరూ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా విద్యను కొనసాగించాలి. కొత్తగా నిర్మించబోయే దార్మెటరీ హాల్ ను ప్రత్యేకంగా నేనే డిజైన్ చేయించి శాశ్వతంగా నిలిచేలా చేస్తా.తల్లి తండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులదే.సర్వేల్ పాఠశాలలో 1000 మంది విద్యార్థులు చదివేలా తీర్చిదిద్దాలి. మునుగోడు నియోజకవర్గంలో మండలానికి 5 పాఠశాలల చొప్పున 30 స్కూల్ లను నిర్మించేలా కృషి చేస్తా.పిల్లల ఆరోగ్యం ,ఆహారం విషయంలో తేడా రావొద్దని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవం

## అధ్యక్షులుగా,మూలి మహేష్

## ప్రధాన కార్యదర్శి, కందుకూరి కొండల్



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 27) :** ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ యాచారం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మూలిమహేష్, ఉపాధ్యక్షులు మందలింగం, అధికార ప్రతినిది మస్కు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్ , కార్యదర్శులు కొమ్ము విక్రం, సహాయ కార్యదర్శి మస్కు శ్రీనివాస్ ఎన్నుకున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ , మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు హాజరయ్యారు. ఎన్నుకున్న కమిటీకి నియమాక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ బి సి డి వర్గీకరణ కోసం మాదిగలను ఐక్యం చేయుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బండిమీద కృష్ణ, చింతుల్ల సాయిలు, కొండపురం యాదగిరి, చిన్నోల్ల యాదయ్య, నల్లవెల్లి జంగయ్య, కంబాలపల్లి సాయిలు, మూలి వెంకటయ్య, మస్కు యాదగిరి, తొట్ల బాలరాజ్, శంకర్, మస్కు మహేష్, కంబాలపల్లి తరుణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పథకం బిల్లులు వెంటనే చెల్లించాలి

## ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేత




**యాచారం, శాసనసభ న్యూస్ ( నవంబర్ 27) :** రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులను, వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఎంఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ మల్లేష్, కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటున్న బడులలో విద్యను నిర్వీరం చేస్తుందని ఆయన ఆరోపించారు. మధ్యాహ్న భోజనం పథకం బిల్లులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. మెస్ బిల్లులు ఇవ్వకపోవడం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా పెట్టాలని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా బిల్లులు వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈనెల 28, 29 తేదీలలో మండల కార్యాలయంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నరేందర్,కార్యదర్శి పద్మ, సభ్యులు అంశమ్మ, నరసమ్మ, లక్ష్మమ్మ, నాగమ్మ, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు

**- ఆశ్రత బాలికల జూనియర్ కాలేజీలో బాల్య వివాహాల చట్టంపై అవగాహన**




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** ప్రధానమంత్రి బాల్యవివాహ ముక్త భారత్ అనే పిలుపు మేరకు బుధవారం నాడు స్థానిక ఆశ్రత బాలికల జూనియర్ కాలేజీలో ఇబ్రహీంపట్నం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది.కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి, ఇబ్రహీంపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నరెడ్ల అంజన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ధనంజయ గౌడ్ హాజరై మాట్లాడుతూ బాల్య వివాహల చట్టం గురించి విద్యార్థినులకు సవివరంగా వివరంచారు. మైనర్ బాలబాలికల వివాహం చట్ట వ్యతిరేకమని చెల్లుబాటు కాదని, అందుకు ప్రోత్సహించిన తల్లితండ్రులకు గాని ఇతర వ్యక్తులకు గాని రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఉంటుందని తెలిపారు. బాలబాలికలు పూర్తిగా విద్యాపైనే దృష్టిసారించి ఉన్నత శిఖరాలకు



ఎదుగాలని, తప్పుడు మార్గాలు ఎంచుకుని తల్లి తండ్రులకు తలవంపులు తీసుకురావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ రవి కుమార్, న్యాయవాద సంఘం ఉపాధ్యక్షుడు ఆకుల రమేష్, న్యాయవాది దాసరి శ్రీనివాస్, ఇతర కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిరిడి సాయిబాబా భక్త ఐక్యవేదిక సమావేశానికి హాజరైన మంచికంటి ధనుంజయ

**- సమావేశానికి హాజరైన వివిధ సాయిబాబా ఆలయాల నిర్వాహకులు.**




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** "షిరిడీ సాయి భక్త ఐక్య వేదిక" ఆధ్వర్యంలో బుధవారం నాడు భాగ్యనగరంలోని నాగోల్ దేవకీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశానికి తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి షిరిడి సాయిబాబా ఆలయాల నిర్వాహకులు సమావేశానికి హాజరయ్యారు. గత కొన్ని రోజులుగా సాయిబాబా ఆలయాల పైన అసత్య ప్రచారాలు జరుగుతున్నందున షిరిడి సాయి భక్త ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలువురు తమదైన శైలిలో ఆలయాల పవిత్రతను కాపాడేందుకు కార్యాచరణతో ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి, విజయవంతం చేసిన సాయి బంధు మిత్రులందరికీ షిరిడి సాయి భక్త ఐక్యవేదిక తరపున పేరుపేరున ధన్యవాదాలు తెలుపిన చింతపల్లి సాయి సన్నిధి ఆలయ చైర్మన్ మంచి కంటి ధనుంజయ.

# శివంపేట ఎస్సైగా మధుకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్ బ్యూరో, శాసనసభ :** శివంపేట ఎస్సైగా మధుకర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన మహిపాల్ రెడ్డిని మెదక్ విఆర్ కు బదిలీ చేశారు. మెదక్ విఆర్ లో ఉన్న మధుకర్ రెడ్డిని శివంపేట ఎస్సైగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై మధుకర్ రెడ్డిని కానిస్టేబుళ్లు సన్మానించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు.



# మక్తల్‌లో పోలీసులు అత్యుత్సాహం



**మక్తల్, తెలంగాణ శాసన సభ :** మక్తల్‌లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శనకు వెళ్తారనే అనుమానంతో బుధవారం తెల్లవారు జామున మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన నేతలను అరెస్టు చేసి జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మద్దూర్ పోలీస్ స్టేషన్‌కు నారాయణపేట పోలీసులు తరలించారు. మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫాయిజన్‌తో విద్యార్థులు అవస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మక్తల్‌లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శనకు వెళ్తారనే అనుమానంతో బుధవారం తెల్లవారు జామున మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన నేతలను అరెస్టు చేసి జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మద్దూర్ పోలీస్ స్టేషన్‌కు నారాయణపేట పోలీసులు తరలించారు.మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫాయిజన్‌తో విద్యార్థులు అవస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# మాల్ గ్రామంలో సగర సంఘం నూతన కమిటీ ఎన్నికల సమావేశం



**చండూర్ (చింతపల్లి) నవంబర్ 27 (శాసనసభ న్యూస్) :** చింతపల్లి మండలం పరిధిలోని మాల్ గ్రామంలో సగర ఉప్పర సంఘం నూతన కమిటీ ఎన్నికల సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధులుగా రాష్ట్ర నాయకులు సందపట్ల లక్ష్మణ్ సాగర్, జిల్లా నాయకులు సందపట్ల రాజేష్ సాగర్, నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సాగర్, ప్రధాన కార్యదర్శి బల్గురి కరుణాకర్ సాగర్, కోశాధికారి కొలుగురి ప్రవీణ్ సాగర్, జిల్లా సీనియర్ నాయకులు పెండెం వెంకటేష్ సాగర్ ఆధ్వర్యంలో అధ్యక్షులుగా పెండ్యాల యాదయ్య సాగర్, అధ్యక్షులుగా ఎదటి సింహయ్య సాగర్ ,ప్రధానకార్యదర్శి చంద గోవర్ధన్ సాగర్,కోశాధికారి పెండ్యాల రామకృష్ణ సాగర్,ఉపాధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు సందపట్ల విజయరాణి సాగర్, ప్రధాన కార్యదర్శి ఎదుటి సుగుణ సాగర్, కోశాధికారి సందపట్ల ప్రేమలత సాగర్,యువజన సంఘం అధ్యక్షులు చంద శ్రీను సాగర్, ప్రధానకార్యదర్శి పెండ్యాల శ్రీను సాగర్, కోశాధికారి పెండ్యాల గంగాధర్ సాగర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సగర బంధువులు పాల్గొన్నారు.

# మర్రిగూడెం & వట్టిపల్లి మండల గ్రామ సగర ఉప్పర సంఘం నూతన కమిటీ ఎన్నికల సమావేశం



**చండూర్ (మర్రిగూడెం) నవంబర్ 27 (శాసనసభ న్యూస్) :** మర్రి గూడెం & వట్టిపల్లి మండల గ్రామ పరిధిలోని సగర సంఘం నూతన కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సాగర్, ప్రధాన కార్యదర్శి బల్గురి కరుణాకర్ సాగర్, కోశాధికారి కొలుగురి ప్రవీణ్ సాగర్, జిల్లా సీనియర్ నాయకులు పెండెం వెంకటేష్ సాగర్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా గంట తిరుమలేశ్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా వేముల చంద్రశేఖర్ సాగర్, కోశాధికారిగా గంట యాదయ్య సాగర్, ఉపాధ్యక్షులుగా గంట శ్రీనివాస్ సాగర్, యువజన సంఘం అధ్యక్షులుగా గంట ప్రకాష్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా గంట రాజు సాగర్, మహిళా కమిటీ అధ్యక్షులుగా వేముల జ్యోతి సాగర్, ప్రధాన కార్యదర్శిగా గంట అరుణ సాగర్, కోశాధికారిగా గంట సుమతి సాగర్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేముల సత్తయ్య సాగర్, బాకరపు అశోక్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# రంజోల్ గురుకుల కళాశాలలో బచ్ పన్ బచావో కార్యక్రమం






**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో రంజోల్ గురుకుల కళాశాలలో బచ్ పన్ బచావో కార్యక్రమం ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి, న్యాయవాది రాఘవేంద్ర నాయక్ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది.న్యాయవాదులు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం, సైబర్ క్రైం గురించి వివరించారు. బాల్య వివాహా బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యాంగా ఉంచబడతాయని తెలియజేసారు. బాల్య వివాహ నిరోధకత పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సృజన, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఈదుల కుంట చెరువును పరిశీలించిన
## హైడ్రా రంగనాథ్



**హైదరాబాద్ బ్యూరో, శాసనసభ :** హైదరాబాద్ లోని ఈదుల కుంట చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. మాదాపూర్ డివిజన్ ఖానమెట్ పరిధిలో 6 ఎకరాల 5 గుంటల విస్తీర్ణ్యం గల ఈదుల కుంట చెరువుపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను వేశారని స్థానికులు ఫిర్యాదు చేశారు. చెరువును కాపాడాలని కోరడంతో ఈదుల కుంటను రంగనాథ్ స్వయంగా పరిశీలించారు. చెరువును కబ్జా కాకుండా కాపాడుతామని హామీ ఇచ్చారు.

## 7వ తరగతి గురుకుల విద్యార్థి ఆత్మహత్య



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణలో మరో విషాదం చోటు చేసుకుంది. 7వ తరగతి గురుకుల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఇవాళ ఉదయం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్నాడు 7వ తరగతి విద్యార్థి. వనపర్తి జిల్లా మదనాపురం బాలుర గురుకులంలో దుప్పటితో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు కొన్నురు గ్రామానికి చెందిన 7వ తరగతి విద్యార్థి ప్రవీణ్.అయితే.. 7వ తరగతి విద్యార్థి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో తెలియదు.. కానీ.. ఎవరూ లేని సమయంలో.. ఈ సంఘటన జరిగిందని తోటి విద్యార్థులు చెబుతున్నారు. ఇక ఈ సంఘటనపై అధికారులు కూడా ఏం చెప్పడం లేదు. ఉపాధ్యాయులు వేధిస్తే.. ఇలా చేసుకున్నాడా.. లేక ఇతర కారణాల తెలియాల్సి ఉంది. మొత్తానికి ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్. ఐ ని కలసిన నాయకులు




**చండూర్ నవంబర్ 27 (శాసనసభ న్యూస్ :** మునుగోడు మండలం సబ్ ఇన్ స్పెక్టర్ ఇరుగు రవి ని మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ, మాజీ సర్పంచ్ పందుల నర్సింహ్మా మర్యాదపూర్వక కలసి శాలువాలతో సన్మానించారు.

## కఠోర దీక్షతో గంగను భువికి రప్పించిన
# చరిత్ర భగీరథునిది
### - భగీరథుని చరిత్ర నేటి సమాజానికి తెలియాలి
### రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ సగర





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** భూమండలంపై సర్వ జీవకోటికి ప్రాణాధారమైన గంగను ఒంటి కాలుపై కఠోరమైన తపస్సు చేసి దివి నుండి భువికి తీసుకువచ్చిన మహానుభావులు శ్రీ భగీరథ మహర్షి అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం దోమడుగు గ్రామంలో స్థానిక పటాన్చెరు శాసనసభ్యులు గూడెపు మహిపాల్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని బుధవారం ప్రతిష్టించారు. ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు గూడెపు మహిపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ భగీరథుని చరిత్ర నేటి సమాజానికి తెలియ చెప్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వేల సంవత్సరాల పాటు ఒంటి కాలుపై కఠోరమైన దీక్ష చేపట్టి పరమశివుని మెప్పించి గంగమ్మను దివి నుండి భువికి తీసుకువచ్చిన చరిత్ర భగీరథునిది అని అన్నారు. భగీరథుని వారసులుగా పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా సగరుల జీవితం నేడు కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భగీరథుని వంశమైన సగరులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ఆర్థికంగా రాజకీయంగా విద్య, ఉపాధి పరంగా అవకాశాలు సన్నగిల్లి అన్ని రంగాలలో వెనుకబాటుకు నెట్టివేయబడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సగరులను చైతన్యం చేసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి తమ న్యాయమైన డిమాండ్ ను సాధించుకుంటామని ఆయన అన్నారు. భగీరథుని విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాదు ట్యాంక్ బండ్ పై మహనీయుల సరసన ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మంచినీటి పథకానికి మిషన్ భగీరథ అని నామకరణం చేసి చేతులు దులుపుకుంది తప్ప సగరులకు చేసిందేమీ లేదని శేఖర్ సగర ఆరోపించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అన్ని జిల్లాలలో ఇలాంటి విగ్రహాలను ఏర్పాటు చేసి తమ జాతిని మరింత చైతన్యవంతం చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. స్థానిక దోమడుగు సగర సంఘం అధ్యక్షులు ఆంజనేయులు సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాజశేఖర్ సగర, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరి కిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రేఖబు మురళీకృష్ణ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య సగర, జిల్లా కోశాధికారి చిన్న అంజయ్య సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు డిండి శేఖర్ సగర, సంఘం నాయకులు తుక్కన్న సగర, శెట్టి రవి సాగర, రామ్ నారాయణ సగర, శివకుమార్ సగర, మల్లేశం సగర, కొవ్వూరి శ్రీనివాస్ సగర, గోని ప్రవీణ్ సగర, మహంకాళి నాగరాజు సగర, రాజు సగర, జనార్దన్ సగర, గణపతి సగర, రాచకొండ పండరి సగర, హనుమంతు సగర, రామోజీ పల్లి సాయిలు సగర, శ్రీనివాస్ సగర, ఉప్పరి సత్యనారాయణ సగర, నర్సింలు సగర, ధ్యాప రవి సగర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవాలయం లో ఘనంగా కార్తీక భజనలు

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం లో నిత్యం కొనసాగుతున్న కార్తీకమాసం భజన కార్యక్రమం. ప్రతిరోజు ఒకరు కార్తీకం చేయడంతో నిత్యం కొనసాగుతున్న కార్తికం. భజన బృందం సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని, మద్దెల, తాళాలతో భజనలు, కీర్తనలు అమితంగా ఆలపించి భక్తులను ఆకట్టుకుంటున్నారు.ప్రతినిత్యం శివాలయంలో శాస్త్రోక్తంగా ఆధితుని భాస్కర్ శర్మచే క్రమం తప్పకుండా నిత్య పూజలు అభిషేకాలు జరుగుతున్నాయి. కార్తీక మాసం ముగిసే వరకు భజనలు కొనసాగుతాయని భజన బృందం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెరటిపల్లి రాములు, బొలసాని సత్యనారాయణ, ఉప్పల యాదయ్య, ఆడెపు రాములు, నల్లవెల్లి యాదయ్య, సుంకోజు జగనా చారి, ఎల్లంకి రవి, గుంటూరు బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీ చాటుకున్న కండక్టర్ డేరంగుల వెంకటేష్



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** నిత్యం ఆర్టీసీ బస్సుల్లో వేలాది మంది ప్రయాణికులు తమ గమ్య స్థానాలకు చేరుకునే క్రమంలో కొన్ని సందర్భాలలో వారి వస్తువులను మర్చిపోతుంటారు.నేటి కాలంలో పరాయి సొమ్ము దొరికితే మూడో కంటికి తెలియకుండా దాచుకునే వారే ఎక్కువగా ఉన్నారు.ఇలాంటి సమయంలో విలువైన వస్తువులు పోతే వాటిపై ఆశలు వదులుకోవాల్సిందే అయితే ఇలాంటి సమాజంలో నిజాయితీ పరులు కూడా ఉన్నారు.విధి నిర్వహణలో పోల్కంపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసి కండక్టర్ డేరంగుల వెంకటేష్ నిజాయితీ ని చాటుకున్నారు.బస్సులో ఓ ప్రయాణికురాలు బ్యాగ్ మరచిపోయి బస్సును దిగిపోయింది.ఆ తరువాత బస్సులోని ఓ సీటులో బ్యాగ్ ఉండటాన్ని కాండక్టర్ గమనించారు.వెంటనే బ్యాగ్ తీసి చూసే సరికి అందులో 10 వేల నగదు పరిశీలించారు.సిఐ సమక్షంలో మహిళకు బ్యాగ్ అందించడం జరిగింది.ఇక కాండక్టర్ నిజాయితీని సీఐ ఇతర అధికారులు తోటి సిబ్బంది వెంకటేష్ ని ప్రత్యేకంగా ప్రశంసించారు.

# చీరలు కట్టుకొని ఆర్టీసీ బస్సు ఎక్కి నిరసన తెలిపిన దివ్యాంగులు

**నర్సంపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల తమకు కేటాయించిన సీట్లల్లో కూడా మహిళలే కూర్చుంటున్నారని దివ్యాంగులు, బుధవారం నాడు తమకు ఉచిత ప్రయాణం కల్పించి, 3 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చీరలు కట్టుకొని దివ్యాంగులు నిరసన తెలిపారు.



# కేటీఆర్ భ్రమల్లో బతుకుతున్నారు

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భ్రమల్లో బతుకుతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెసను కూకటి వేళ్లతో సహా పెకిలించడం ఎవరి తరమూ కాదన్నారు. 'గత కొద్ది రోజులుగా కేటీఆర్ ఏమి.. ఎందుకు మాట్లాడుతున్నాడో అర్థం కావట్లేదు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నడు. కలెక్టర్‌ను పట్టుకుని సన్యాసి అంటున్నాడంటే ఆయన మైండ్ సెట్ సరిగా లేదని అర్థమవుతోంది'అని వ్యాఖ్యానించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో భట్టి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. మంత్రుల్లో అభిప్రాయ భేదాలు లేవని, తమవి ఉమ్మడి నిర్ణయాలని చెప్పారు. తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపునకు ప్రోత్సహించట్లేదన్నారు. వారే అక్కడ ఇమడలేక గ్రూపులుగా మారి ఆ పార్టీని వీడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమకు టచ్‌లోనే ఉన్నారన్నారు. ప్రగతిశీల ఆలోచన, సంక్షేమం, అభివృద్ధి అనే మూడు అంశాలతో ముందుకెళ్తున్నామని తెలిపారు. రైతు భరోసా విధివిధానాలపై కసరత్తు జరుగుతోందన్నారు.రుణమాఫీ విషయంలో రేషన్ కార్డులు లేక.. పొరపాట్లు జరిగి ఉన్నవాటికి సంబంధించి సర్వే చేసి వారికీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇటీవల చోటుచేసుకుంటున్న సంఘటనలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు.. ఆయా వసతి గృహాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలంటూ సీఎం ఆదేశించారని తెలిపారు. 'రాష్ట్రంలో ఏయే కులాల వారు ఎంతమంది? రాజ్యాంగ ప్రవేశిక ప్రకారం అందరూ సమానంగా ఎదిగారా? లేదా? అన్నది తెలుసుకునేందుకు కులగణన సర్వే చేస్తున్నాం. ఇంతకాలం రాష్ట్రాన్ని దోపిడీ చేసిన బ్యాచ్‌కు ఈ లెక్కలు తీస్తే ఇబ్బంది.. అందుకే వ్యతిరేకిస్తోంది' అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించామని,త్వరలోనే పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలు ఉంటాయని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో పంచిన 26 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల వివరాలు సకరిస్తున్నామని, ధరణి వచ్చిన తర్వాత వాటి పరిస్థితి ఏంటన్నది ఆరా తీస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అసైన్డ్ భూములను తిరిగి అర్హులైన వారికి పంచుతామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోందని, బీజేపీకి డౌన్ ట్రెండ్ ప్రారంభమైందని భట్టి చెప్పారు.కేటీఆర్ దందాలు బయటికి తెస్తున్నారనే: ఆది శ్రీనివాస్ అధికారం పోయినా కేటీఆర్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సీఎం రేవంత్ మొదలుకుని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వరకు అందరిపైనా కేటీఆర్ నోరు పారేసుకుంటున్నాడని మండిపడ్డారు. సీఎల్పీ మీడియా హాల్లో మాట్లాడుతూ.. సిరిసిల్లలో గత పదేళ్లుగా కేటీఆర్ చేసిన భూ, ఇసుక దందాలను కలెక్టర్ బయటకు తీస్తున్నందునే ఆయనపై అక్కసు వెల్లగక్కుతున్నాడన్నారు.రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి అన్నారు.నిర్మాణాత్మక పాత్రను పోషించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా సంకుచిత మనస్తత్వంతో వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు.



# భగీరథ నీళ్లను వినియోగించేలా చర్యలు

## ఆర్వో ప్లాంట్లు, బోరు నీళ్ల వాడకాన్ని తగ్గించాలి: సీతక్క



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్లను వినియోగించేలా చర్యలు చేపట్టాలని,ఇందు కోసం సరఫరా అవుతున్న తాగునీటిపై ప్రజలకు విశ్వాసం, అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. రూ.వేల కోట్లు ఖర్చుచేసి మిషన్ భగీరథ వ్యవస్థను ఏర్పాటు చేసినా... ప్రజలు ఇంకా ఆర్వో ప్లాంట్లు, బోరునీళ్లపై ఆధారపడుతున్నారని ఈ పరిస్థితిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్వో ప్లాంట్లు, బోరునీటి వల్ల దీర్ఘకాలంలో ఎటువంటి సమస్యలు తలెత్తుతాయో ప్రజలకు వివరించాలన్నారు. త్వరలో వికలాంగుల పింఛన్ పెంపు అసెంబ్లీ ఎన్నికల్లో హామీనిచ్చిన మేరకు వికలాంగులకు త్వరలోనే పింఛన్‌ను పెంచుతామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. డిసెంబరు 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకు ని బుధవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వికలాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వైకల్యాన్ని దురదృష్టంగా భావించకుండా.. ఓటమి వచ్చినా కుంగిపోకుండా ప్రతిభతో పట్టుదలగా లక్ష్య సాధనకు ప్రయత్నం చేయాలని సూచించారు

## నెరవేరిన దశాబ్దాల కల బీటీ రోడ్డు ప్రారంభోత్సవంతో

# హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**నాంపల్లి న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మునుగోడు నియోజకవర్గం లోని నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామంలో సాగర్ హైవే దేవత్ పల్లి గేటు నుండి శర్బాపురం గ్రామం వరకు 4 కోట్ల 35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 5.7 కిలోమీటర్ల బీటీ రోడ్డును ప్రారంభించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..నాంపల్లి మండలానికి మల్లేపల్లి దేవరకొండ పట్టణాలకు వెళ్లడానికి సాగర్ హైవే వరకు దశాబ్ద కాలంగా రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది.. మల్లేపల్లి నాంపల్లికి రాకపోకలకు రవాణా అసౌకర్యంగా ఉండేది..కాంగ్రెస్ ప్రభుత్వం కొలువైన తర్వాత ఈ రోడ్డుపై ప్రయాణించే పది గ్రామాల ప్రజలు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా.. వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే గారు రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయించి



యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించారు.. పనుల జాతరలో భాగంగా ఈరోజు కొత్తగా నిర్మించిన రోడ్డు ప్రారంభించడంతో 10 గ్రామాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి రఘుపతి రెడ్డి పూల పూల వెంకన్న గ్రామ మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ ముదిగొండ దుర్గయ్య ముదిగొండ మల్లేష్ పూలపాక వెంకటేష్ పూలపాక నారాయణ కొండల్ రత్నాకర్ సైదులు బొల్లంపల్లి గణేష్ బత్తుల పాల్గొన్నారు.

# విద్యాభారతి ఉన్నత పాఠశాలలో "లా డే" సదస్సు

- విద్యార్థులకు రాజ్యాంగం అంశాలపై అవగాహన కల్పించిన న్యాయవాదులు.
- విద్యార్థులు నిబంధనలకు విరుద్ధంగా వాహనారలు నడిపి తే చర్యలు తప్పవు.





**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27:** "లా దినోత్సవం" పురస్కరించుకొని మంగళవారం నాడు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక విద్యాభారతి ఉన్నత పాఠశాలలో సదస్సును ప్యానెల్ అడ్వకేట్ సోమశేఖర్, రుదయ్య స్వామి, న్యాయవాది రాఘవేంద్ర నాయక్ నిర్వహించి విద్యార్థులకు రాజ్యాంగ అంశాలపై అవగాహన కల్పించారు.న్యాయవాదులు మాట్లాడుతూ "లా డే" విశిష్టతపై,భారత రాజ్యాంగంపై,చట్ట విధానాలపై విద్యార్థులకు తెలియజేసారు.ప్రాథమిక హక్కులు,ఆదేశ సూత్రాలపై అవగాహన కల్పించారు. సరైన వయసు వచ్చేవరకు వాహనాలు నడపకూడదని, ఒకవేళ పై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపి ప్రమాదానికి కారణమైతే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులు కూడా శిక్షార్హులేనని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాలకు,మహిళలకు,విద్యార్థులకు,న్యాయాన్ని అందుకోలేని నిరుపేదలకు న్యాయాన్ని అందించాలనే సదుద్దేశంతో లీగల్ సర్వీసెస్ సంస్థలు ఏర్పడ్డయని, ఆ సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మోటారు వాహనాల చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకేరోజు అనారోగ్యంతో ముగ్గురు వృద్ధులు మృతి

## చింతుల్ల గ్రామంలో విషాదఛాయలు పలువురి నేతల పరామర్శ

**యాచారం, శాసనసభ న్యూస్ ( నవంబర్ 27) :** మండల పరిధిలో చింతుల్ల గ్రామంలో ఒకేరోజు ముగ్గురు వృద్ధులు సామర్ది లక్ష్మయ్య, వడ్ల జంగయ్య, విజప జనార్ధన్ మృతి చెందడంతో గ్రామంలోని విషాదఛాయలు అలముకున్నాయి. మంగళవారం అనంతరం... బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంకని ఈశ్వర్, మాజీ సర్పంచ్ సత్యపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు కంకర్ల రమేష్, మాజీ ఉపసర్పంచ్ అంబోజ్ రమేష్ మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారికి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.







# ఉప్పరిగూడలో..ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనని అన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, అందరినీ సమానంగా చూడాలని, అందరికీ అవకాశాలివ్వాలని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని చేపట్టొచ్చని ఇలా అనేక హక్కులన్నీ కూడా రాజ్యాంగం కల్పించినవే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ అంబేద్కర్ కమిటీ సభ్యులు బోసుపల్లి వీరేష్, నరుకుడి సహదేవ, నల్లోల యాదయ్య, నరాల మల్లేష్, నరాల రఘు, కొంగరి నరసింహ, నల్లోల బుగ్గ రాములు, నరాల జంగయ్య, అజయ్ లతోపాటు మడుపు వెంకటేష్, మంత్రి యాదయ్య, శ్రీను, శబీర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ,ఖమ్మం,వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ జాబితను క్షుణ్ణంగా పరీక్షించాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్.**

**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** చింతపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న చింతపల్లి బీజేపీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ,ఖమ్మం,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ఓటు నమోదు ప్రక్రియను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి. ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం స్థానికంగా ఓటు కలిగిన వారు మాత్రమే ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్న ఓటర్ దరఖాస్తును సంబంధిత అధికారులు (బి ఎల్ ఓ) లు ఆ ఓటును పరిశీలించి నిర్ధారణ చేస్తారు. కానీ చింతపల్లి మండలంలో మొదటి జాబితాను పరిశీలిస్తే నూటికి 80 శాతం స్థానిక హితరులే ఎమ్మెల్సీ ఎలక్షన్ కు ఓటు హక్కు పొందినారు. కావున ఇప్పటికైనా స్థానికేతరులను ఓటర్



జాబితా నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చింతపల్లి మండలం హరిజనా పురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంబాలపల్లి శేఖర్, మాజీ అధ్యక్షులు చెట్టిపల్లి చిరంజీవి, అమ్మ ఆదర్శ పాఠశాల కంబాలపల్లి నరసమ్మ, రామకృష్ణ, ఇంచార్జ్ సెక్రటరీ ప్రియాంక, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ శేషు ఉపాధ్యాయులు ఉష, లలిత తదితరులు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

## - కోహిర్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్

**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల పరిధిలో గల దిగ్వాల్ గ్రామ శివారులోని గ్యాస్ పరిశ్రమ వెనుక గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. స్థానికులు గుర్తించి కోహిర్ పోలీసులకు సమాచారం అందించారు. మంగళవారం సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉండవచ్చని ప్రాథమిక అంచనా వేశారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు



తెలిసినచో కోహిర్ ఎస్సై సతీష్ కు సమాచారం అందించాలని తెలిపారు.

# ధోనియాలలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

## - శంఖుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

**కొండమల్లేపల్లి, శాసనసభ న్యూస్ నవంబర్ 27 :** కొండమల్లెపల్లి మండల పరిధిలోని దోనియాలలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను పార్టీ శ్రేణులు,అధికారులతో కలిసి మంగళవారం నాడు శంఖుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ



కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్,మాజి వైస్ ఎంపీపీ కసార్ల వేంకటేశ్వర్లు, సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సీనియర్ నాయకులు జగదీష్,మాజి ఎంపీటీసీ లాలు నాయక్, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, పి ఆర్ ఎస్ సి తిరుపతయ్య,డి ఈ జీవన్ సింగ్,ఏ ఈ ఇందిరా, ఎంపీ డీఓ బాల్ రాజు రెడ్డి,ఏపీఓ యామని,యువ నాయకులు మహేందర్,సుభాష్ నాయక్,విప్పల పల్లి జిత్తెందర్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, జిత్తేందర్,మల్లేష్, అందుగు ల ముత్యాలు,గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు

**మంచాల, శాసనసభ న్యూస్ నవంబర్ 27 :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో చెకుముకి పోటీలు నిర్వహించిన పరీక్షల్లో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకుని జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. మొదటి స్థానములో ఉత్తీర్ణులైన ఆరుట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులను జన విజ్ఞాన వేదిక రాష్ట్రకమిటీ సభ్యులు సాయిబాబా, కన్వీనర్ అజ్మత్ ఖాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచాల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసింహ్మా రెడ్డి, సలీం ఖాన్, తుల్జరామ్, డాక్టర్ జగన్నాథ్, మోతి లాల్, వెంకట్ నర్సయ్య, మండల యాదయ్యా, కంబాల పల్లి శ్రీకాంత్ తదితర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ అజ్మత్ ఖాన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులు సైన్స్



పట్ల ఆసక్తిని పెంచుకొని శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలన్నారు. మంచాల మండలంలో చెకుముకి పరీక్షలు నిర్వహించడానికి అనుమతి ఇచ్చిన గౌరవ మండల విద్యాధి కారి శ్రీ రామ్ దాస్ కు అయన కృతజ్ఞతలు తెలియజేసారు. మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు,ఉపాద్యాధ్యాయులకు దన్యవాదాలు తెలియజేశారు.

# మహారాష్ట్ర లో బిజెపి పార్టీ అఖండ విజయం సాధించింది

## - మాదగోని నరేందర్ గౌడ్

**చండూర్ నవంబర్ 27 (శాసనసభ న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పాటు వివిధ రాష్ట్రాలో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి సత్తా చాటడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ అభివృద్ధి మంత్రం పనిచేస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుపొందిన బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించిందని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో యోగి ఆదిత్య నాథ్ సారధ్యంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వామ పార్టీ లు విజయం సాధించిందని అన్నారు.

# నెరవేరిన దశాబ్దాల కల

## - బీటీ రోడ్డు ప్రారంభోత్సవంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన గ్రామస్తులు.

**నాంపల్లి, శాసనసభ న్యూస్ నవంబర్ 27 :** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామంలో సాగర్ హైవే దేవత్ పల్లి గేటు నుండి శర్భాపురం గ్రామం వరకు 4 కోట్ల 35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 5.7 కిలోమీటర్ల బీటీ రోడ్డును ప్రారంభించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.నాంపల్లి మండలానికి మల్లేపల్లి దేవరకొండ పట్టణాలకు వెళ్లడానికి సాగర్ హైవే వరకు దశాబ్ద కాలంగా రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది. మల్లేపల్లి నాంపల్లికి రాకపోకలకు రవాణా అసౌకర్యంగా ఉండేది.కాంగ్రెస్ ప్రభుత్వం కొలువైన తర్వాత ఈ రోడ్డుపై ప్రయాణించే పది గ్రామాల ప్రజలు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి



చేయించారు. పనుల జాతరలో భాగంగా మంగళవారం కొత్తగా నిర్మించిన రోడ్డు ప్రారంభించడంతో 10 గ్రామాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి, పూల వెంకన్న, గ్రామ మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ ముదిగొండ దుర్గయ్య, ముదిగొండ మల్లేష్, పూలపాక వెంకటేష్, పూలపాక నారాయణ, కొండల్ రత్నాకర్, సైదులు బొల్లంపల్లి, గణేష్ బత్తుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం తప్పక నియమ నిబంధనలు పాటించాలి

## - నల్లగొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్.






**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 27 :** ప్రభుత్వ వైద్యులైన, ప్రైవేట్ వైద్యులైన మానవతా దృక్పథంతో పనిచేయాలని, వైద్యానికి వచ్చిన వారితో మర్యాదగా వ్యవహరించాలని నల్గొండ జిల్లా వైద్యాధికారి పుట్ల .శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయ తీలోని లౌక్యశ్రీ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్,రోగులు ఉన్న వార్డులను పరిశీలించారు. అక్కడికొచ్చిన చిన్నారి తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి హాస్పిటల్ ముందు పక్కాగా చార్జీల వివరాలు ఉండాలని, గోడకు డిస్ప్లే పెట్టి దాంట్లో రేట్లు ఉంచాలని ఆయన హాస్పిటల్ యజమాన్యానికి సూచించారు. క్వాలిఫికేషన్ లేకుండా వైద్యం చేసే వైద్యులపై, ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరిస్తామని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని ఆసుపత్రులను సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాల్ వెంకటేశ్వర నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్. వంశీకృష్ణ ,హెచ్ ఈ ఓ. వి.వి .చారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గొడుకొండ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణం లో గుర్తు తెలియని యాచకుడుమృతి

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :**26 వతేది మంగళవారం నాడు ఉదయం 9:00 గంటల ప్రాంతంలో, మాల్ నుండి మర్రిగూడ వెళ్లేరోడ్డులో గోడుకొండ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ షట్టర్ నెంబర్-8 ముందు ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందడం జరిగింది. అతడు గత ఆరు నెలలుగా



మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో చిత్తు కాగితాలు,ఇతర వస్తువులను ఏరుకుంటూ భిక్షాటన చేస్తూ జీవిస్తూ, సోమవారం రోజు ఆనారోగ్యంతో చనిపోయినట్లుగా చింతపల్లి పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అతని వయసు సుమారు 40 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు ఉండవచ్చని, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, బ్లూ కలర్ చెక్స్ కలిగిన ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి ఉన్నాడు.గొడకొండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీపాద వేణు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. మరణించిన వ్యక్తి గురించి ఏమైనా వివరాలు తెలిస్తే చింతపల్లి పోలీసులకు ఫోన్ 871 2670 230, 8712670156 సమాచార అందించాలని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి యాదయ్య తెలిపారు.